


కొత్తకొండ కోరమీసాల స్వామిని

దర్శిస్తే అన్ని శుభాలే

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2   సంచిక - 260   గురువారం08 జనవరి 2026   ఎడిటర్ : బిర్రు కరుణాకర్   పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు

**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి.**

**షాపుల్లో లేని యూరియా యాప్‌లలో ఎలా వస్తుంది? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఖమ్మం బ్యూరో/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవని. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన కేటీఆర్ సభ విజయవంతం జరిగింది.ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల నీ అభినందనలు తెలియ జేసే వారిని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలుమిగతా 2లో...



# అమరావతికి చట్టబద్ధత కల్పించండి.

**అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**

**జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం**

**60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ**

**రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి**

న్యూఢిల్లీ: **జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు.
మిగతా 2లో...



# రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు**

**విచారణకు రావాలంటూ కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు**

**బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్టు దర్యాప్తులో తేలిన వైనం**




తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత సోదరుడు కొండల్ రెడ్డికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నోటీసులు పంపింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసులో అధికారులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న రోజుల్లో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేశారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం తీసుకోవడం కోసం విచారణకు పిలుస్తున్నారు.మిగతా 2లో...


# 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

**విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..**

**ఏపీలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు**

**ఇది భారత్, ఏపీకి గర్వకారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్య**

**ఈ మార్గంతో సగానికి తగ్గనున్న అమరావతి-బెంగళూరు ప్రయాణ సమయం**




# మున్సిపోల్‌కు సిద్ధంకండి

**పోలింగ్ సిబ్బంది వివరాలు టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయండి**

**జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం -జనవరి 20 లోపు షెడ్యూల్ విడుదల?**

హైదరాబాద్**జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**
మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ఆదేశించింది. రాష్ట్రంలోని మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల రెండో సాధారణ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు సంబంధిత అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బ్యాలెట్ బాక్సులు అంచనా వేసి, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని ఆదేశించారు.రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్ సర్వైలెన్స్ టీంల(ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీం(ఎస్ఎస్‌టీ)ల నియామకం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నియామకం కోసంమిగతా 2లో...



# సీఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి




హైదరాబాద్,**జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.



# కుక్క ఏ మూడ్ లో ఉందో ఊహించలేం

**సుప్రీం ధర్మాసనం**

**కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న**

వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయనిమిగతా 2లో...

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు


**పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియాకం**

న్యూఢిల్లీ,**జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**
త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారంనాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు -పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ 2లో...



# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

**ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక...మీడియాతో చంద్రబాబు**



ఏలూరు,**జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**
గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. మిగతా 2లో...

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

**(మొదటి పేజి తరువాయి)**

ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

**విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..**

**ఏపీలో ఎన్‌హెచ్‌ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు**

**అమరావతి జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**

బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో భాగంగా ఏపీలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనా×) రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ఇది భారత్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు.

"బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (చీఎ-544+)లో వీ/o రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా చీనా× 24 గంటల్లోనే 28.95 లేన్-కిలోమీటర్ల పొడవున, 10,675 మెట్రిక్ టన్నుల తారు కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పింది" అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ దార్శనికత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచస్థాయి రహదారుల నిర్మాణం, ఇంజినీర్లు, కార్మికుల అసాధారణ నిబద్ధత వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఇదే కారిడార్‌లోని ఇతర ప్యాకేజీలలో 2026 జనవరి 11 నాటికి మరో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

భారత్‌మాల ఫేజ్-×× కింద చేపట్టిన ఈ ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం ఇటీవల వేగం పుంజుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నుంచి బెంగళూరుకు ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 11-12 గంటల నుంచి సుమారు 6 గంటలకు తగ్గనుంది. ఈ రహదారి ఏపీలోని గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాల మీదుగా కర్ణాటకలోకి ప్రవేశిస్తుంది.

మొత్తం 518 నుంచి 624 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారిని సుమారు రూ.19,200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇందులో కోడికొండ నుంచి అద్దంకి/ముప్పవరం వరకు 342 కిలోమీటర్ల భాగం పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్ కాగా, మిగిలిన భాగాన్ని బ్రౌన్‌ఫీల్డ్ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏపీ కనెక్టివిటీకి, సరుకు రవాణాకు కీలకం కానుంది.


# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

**వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు**

**కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా**

వాషఙంగ్టన్ **జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు



తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఆరెంజ్ ట్రావెల్స్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

## 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత-ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాద**జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర



ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

----------

# మున్సిపోల్‌కు సిద్ధంకండి

ఉద్యోగుల వివరాలను టీ పోల్ యాప్‌లో తక్షణమే అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఎన్నికల సంఘం నిర్వహించింది. గురువారం ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశం కానుంది. తెలంగాణలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీ పాలకవర్గాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి షెడ్యూల్ ఈ నెల 20వ తేదీ లోపు విడుదలయ్యే అవకాశం ఉంది.

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు ఈ నెల మూడో వారంలో




షెడ్యూల్ విడుదలయ్యే అవకాశమున్నందున అందుకు తగ్గట్టు ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఓటర్ల జాబితా సవరణ గడువును రాష్ట్ర ఎన్నికల సంఘం పొడిగించింది. తెలంగాణ మున్సిపాల్టీ చట్టం, 2019లోని సవరించిన సెక్షన్ 195-ఏ ప్రకారం వార్డు వారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12న ప్రచురిస్తారు. 13 నాటికి పోలింగ్‌స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి వాటిని టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. జనవరి 16న పోలింగ్‌స్టేషన్ల వివరాలతో పాటు ఫొటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను వార్డుల్లోని పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురిస్తారు.

# కుక్క ఏ మూడ్ లో ఉందో ఊహించలేం

**(మొదటి పేజి తరువాయి)**

గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హెూంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.

ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

**(మొదటి పేజి తరువాయి)**

పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు.

అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు.

ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

**(మొదటి పేజి తరువాయి)**

ఇదే కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలకూ నోటీసులు వెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు జారీ అయ్యాయి. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఉన్న అధికారులతో వీరిద్దరికి ఉన్న సంబంధాలపై సిట్ అధికారులు క్షణ్ణంగా ఆరా తీయనున్నట్టు తెలిసింది. అదే సమయంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో బాధితుడైన ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి నుంచి కూడా మరింత సమాచారాన్ని తీసుకునే అవకాశమున్నదని సమాచారం. కొండల్‌రెడ్డి వద్ద ఈ వ్యవహారానికి సంబంధించి పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. ఇక నవీన్‌రావు తండ్రి కొండల్‌రావు, ఎమ్మెల్యే కృష్ణారావు కుమారుడు సందీప్‌ల నుంచి కూడా జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంపై తమకు అవసరమైన సమాచారాన్ని తీసుకోవడానికి అధికారులు ప్రశ్నావళిని సిద్ధం చేసుకొని ఉన్నారని సమాచారం. నిజానికి వీరిద్దరు కూడా బుధవారమే విచారణకు హాజరు కావాల్సి ఉండగా, కారణాంతరాల వల్ల తాము గురువారం వస్తామని సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు



**(మొదటి పేజి తరువాయి)**

సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్, ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు. ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు? అని కేటీఆర్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

**(మొదటి పేజి తరువాయి)**

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**తల్లాడ/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** మండలం పరిధిలో మిట్టపల్లి మల్సూర్ తండా గ్రామంలో రహస్యంగాఇంటిలో సుమారుగా 60 కింటాల రేషన్ ధాన్యాన్ని బుధవారం పోలీసులు చాకచక్యంగా కనుగొనడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం దారిద్ర రేఖకు దిగునున్న కుటుంబాలకు ఉచితంగా ఈ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ కొంతమంది అసంఘటిత వ్యక్తులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రేషన్ షాపుల్లో బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తూ ఈ విధంగా ప్రభుత్వ సొమ్ముని పణంగా పెట్టి ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వాలు చట్టపరంగా కేసులు ఏర్పాటు చేసి నిందితులను రేషన్ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ విషయాన్ని తల్లాడ ఎస్సై. టు బానోత్. వెంకట్ వారి సిబ్బంది పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శశి కుమార్, పోలీస్ కానిస్టేబుల్ నరేష్ సహాయంతో సేదించడం జరిగిందని వారిని అభినందించారు.

# అక్షరాభ్యాసం వేడుకల్లో పాల్గొన్న గర్భిణీ స్త్రీలు

## పోషక ఆహారం తీసుకోవాలి. -సర్పంచ్ కటికి కిరణ్



**తల్లాడ/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** గర్భిణీ స్త్రీలు పోషక ఆహారం తప్పని సరిగా తీసుకోవాలని సర్పంచ్ కటికి కిరణ్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం మల్లారం గ్రామపంచాయతీ ఎన్నికైన సర్పంచి కటికి కిరణ్ కుమార్ అధ్యక్షతన మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సూపర్వైజర్,సత్యవతి , ఏ సి డి పి ఓ నవ్య శ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషక ఆహారం తోటకూరలు ఆకుకూరలు పోస్ట్ ఆహారాల గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అక్షరాభ్యాసం వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తల్లులు బాలింతలు కమిటీ నెంబర్లు అంగన్వాడి టీచర్లు కే నందిని, టి సుభాషిని, ఎం కళావతి, సత్యవతి, కే నాగేంద్రమ్మ, పాల్గొన్నారు అంగన్వాడి కేంద్రాల్లో రేకుల శ్రీనివాసరావు కుర్చీలు స్పాన్సర్ చేశారు.

# చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

## - సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి



**రాయపర్తి/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):** ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా చూడాలని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్,ఉపసర్పంచ్ లను ఏ ఎన్ ఎం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చేన్నబోయిన రావు,ఇల్లందుల భగవాన్, మైనుద్దీన్, ఏఎన్ఎం శోభారాణి, ఆశా వర్కర్ జక్కుల స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# రామ్ సాయి జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

**వర్ధన్నపేట/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో క్రీస్తు శేషులు రామ్ సాయి జ్ఞాపకార్థం 3వ ఇంటర్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు శుక్రవారం 9 తేదీన నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ గొడిశాల శ్రీనివాసులు తెలిపారు.
సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో కాకతీయ పాఠశాల వేదికగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 800 మంది విద్యార్థులు, 30 మందికి పైగా కరాటే మాస్టర్లు పాల్గొననున్నారని తెలిపారు. పాల్గొనే క్రీడాకారులకు పాఠశాల తరఫున భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాభిమానులు, పోషకులు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కరాటే క్రీడాభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ గొడిశాల శ్రీనివాసులు కోరారు.

# పెద్ద పెండ్యాలలో అర్ధరాత్రి నాటు కోళ్ల దొంగతనం!

## మత్తు పదార్థాల మత్తులో గ్రామంలో చోరీల పెరుగుదల



**హనుమకొండ బ్యూరో/ ధర్మసాగర్ జనవరి7(జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి నాటు కోళ్ల దొంగతనం కలకలం రేపింది. ఇంటి వద్ద సాదుకొనే నాటు కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని గ్రామానికి చెందిన మునిగాల రత్నం ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో తన ఇంటి వద్ద ఉన్న నాలుగు నాటు కోళ్లను దొంగలు ఎత్తుల్లినట్లు ఆయన తెలిపారు. ఇదే తరహాలో గ్రామంలోని మరికొంతమంది ఇళ్ల వద్ద కూడా కోళ్ల దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.గ్రామంలో కొందరు యువకులు మత్తు పదార్థాలకు బానిసలై చోరీలకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి కాలంలో చిన్నచిన్న దొంగతనాలు పెరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను విజ్ఞప్తి చేస్తున్నారు.

# హంగార్ సర్వీస్

## 11 రోజులపాటు పేదలకు ఉచిత అన్నదానం





**సత్తుపల్లి/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** హంగార్ సర్వీస్ లో భాగంగా బుధవారం సత్తుపల్లిలో 200 మంది (మధ్యాహ్న భోజనం ) నిరుపేదలకు అన్నదానం చేశారు. తపాలా శాఖ ఏరియా మేనేజర్ రాజేష్, విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గోగడ రమేష్ మాట్లాడుతూ సత్తుపల్లిలో 11 రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి ,కొత్తూరు ప్రభాకర్ రావు , చల్లగుండ్ల అప్పారావు , తోట రమేష్ ,పెనుగొండ రమేష్ , మందపాటి చెన్నారెడ్డి,ఎస్కే వలి , మిద్దె శ్రీను , గార్లపాటి సత్యనారాయణ , వహీద్ , హైమద్ ,చావా మనోజ్ ,రహమద్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ ఉప సర్పంచ్ బోడ శ్రీను నాయక్ సాల్వాతో సత్కారం



**ఖమ్మం/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** మండలం లోగూడూరు పంచాయతీలోబిఆర్ఎస్ పార్టీ నాయకులకుఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడిజిల్లాలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన ఉపసర్పంచ్ బోడ శీను నాయక్ లను బుధవారం మాజీ మంత్రికేటీఆర్ సాల్వతోసన్మాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు, గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రిని కలిసిన బర్మావత్ మోతికుమార్..



**సత్తుపల్లి/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన అథ్లెట్ మౌంటెనియర్ బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)ను విజయవంతంగా అధిరోహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోతికుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి కూడా పాల్గొని, మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోతికుమార్ ముఖ్యమంత్రి కి మరియు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి కి , మరియు యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి సెలవులను ప్రతి ప్రవేట్ స్కూలు కచ్చితంగా పాటించాలి

**పాటించని ప్రైవేట్ స్కూల్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...**

**ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీ ని అరికట్టాలి....**

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం**

**జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్.**



**ఖమ్మం/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను ఈనెల 10వ తారీఖు నుంచి 16వ తారీకు వరకు,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్ పాటించి, అమలుపరచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను పాటించటంతో పాటు ,ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీని అరికట్టాలని, విద్యా శాఖ నిబంధనలను ప్రతి ప్రవేటు స్కూలు పాటించాలని అన్నారు. ట్రస్మా సంఘం పేరుతో ఉండే కొన్ని ప్రైవేట్ స్కూల్స్ సంక్రాంతి సెలవులను పాటించకుండా, స్కూల్స్ నడపాలని చూస్తున్నాయని అట్టి స్కూల్స్ పైన విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా లో విద్యా శాఖకు చెందిన కొంతమంది అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు మద్దతుగా ఉండి, ప్రైవేటు స్కూల్స్ మనుగడకు సహకరిస్తున్నారని ఇది హేయమైన చర్యని అన్నారు.
అర్హత కలిగిన ప్రతి ప్రైవేట్ స్కూల్లో టీచర్స్ కు పి ఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,ప్రభుత్వ సెలవుల ను కచ్చితంగా టీచర్స్ కి వర్తింపజేయాలని ,ఈ సందర్భంగా యాజమాన్యాలకు సూచించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్లో అర్హత కలిగిన (ట్రైనింగ్) టీచర్స్ ను ఉద్యోగులుగా తీసుకోవాలని, పి ఎఫ్, ఈ ఏస్ ఐ, సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ టీచర్స్ ను గుర్తించి ,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ,వాటితో పాటు ఆయువు 5 లక్షల రూపాయల జీవిత భీమాను ప్రైవేట్ టీచర్స్ కు కల్పించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు గణేష్, చౌహాన్, సురేష్ ,అవినాష్, ప్రశాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలం వర్ధన్నపేటలో స్పష్టం

## 12వ వార్డులో ముఖ్య కార్యకర్తల సమావేశం





**వర్ధన్నపేట/జనవరి 7 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో బుధవారం బీఆర్ఎస్ పార్టీ బలం మరోసారి స్పష్టమైంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా సాగింది. ఈ సమావేశానికి 12వ వార్డు అధ్యక్షుడు నక్కరాజు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా నక్కరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీనే నమ్మకమైన శక్తిగా ఉందన్నారు. వార్డులో ఎదురయ్యే ప్రతి సమస్యను పార్టీ తరఫున పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రాబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలుపు అందించడమే కార్యకర్తల లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించడమే నాయకుడికి ఇచ్చే నిజమైన బహుమతిగా అభివర్ణించారు.
ఈ సమావేశంలో 12వ వార్డు ఇన్‌చార్జ్ దుగ్యాల మాధవరావు, మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి, మాజీ కౌన్సిలర్ సుజాతఉరఘు, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్‌తో పాటు గుజ్జ గోపాల్‌రావు, సంపత్‌రావు, మార్తా సారంగపాణి, పట్టణ కార్యదర్శి అజీమ్, రహీం, బొల్లు వెంకటయ్య, జలీల్, భూమా రమేష్, పబ్బాల వెంకటయ్య, గౌస్, నారెల్లి సుధాకర్, భూమ శ్రీను, బోనాల ఎంకన్న, నారెల్లి రాములు, బొల్లు శ్రీను, తెలుగులపల్లి రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా ప్రైవేట్ బస్సుల తనిఖీలు.


**- ఈనెల 18 వరకు తనిఖీలు.**

**- జిల్లాలో 764 వరకు బడి బస్సులు.**

**బస్సుల తనిఖీ ఇక నిరంతర ప్రక్రియ..ఎం వి ఐ.**





**సత్తుపల్లి/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** జాతీయ రోడ్డు భద్రత మాసోచ్చవం (జనవరి 1 నుంచి 31)తో పాటు ఇటీవల జరిగిన స్కూల్ బస్సుల ప్రమాద సంఘటనలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి విస్తృతంగా పాఠశాల బస్సుల తనిఖీలు ప్రారంభించారు.

ఖమ్మం జిల్లాలో 764 వరకు ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఉన్నాయి. సత్తుపల్లిలో 32 బస్సులు తనిఖీలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ . జే.ఎన్ . శ్రీనివాసరావు , సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి స్థానిక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 32 బస్సులను తనిఖీ చేశారు. బస్సుల కండిషన్ తో పాటుడ్రైవర్ల లైసెన్సులు, హ్యాండ్ బ్రేక్, బస్సుల టైర్ల కండిషన్, అత్యవసర ద్వారము ,ఫిట్నెస్ , ఇన్సూరెన్స్ సర్టిఫిట్స్ తదితర 24 అంశాలను క్షణ్ణంగా పరిశీలించి ప్రతి బడి బస్సుకు ఒక రిపోర్ట్ ను తయారు చేస్తున్నారు. సత్తుపల్లి ఏంవీఐ పరిధిలో 147 వరకు బడి బస్సులు ఉన్నాయి. ఈనెల 18వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు. తనిఖీల అనంతరం తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. అన్నారు. తర్వాత కూడా ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు ఒక నిరంతర ప్రక్రియన్నారు.

# వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిపై రాజకీయం

## ద్వంద వైఖరిపై అంబేడ్కరిజం జేఏసీ ఫైర్




**వర్ధన్నపేట/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం వేదికగా మార్చుకున్నారని అంబేడ్కరిజం జేఏసీ తీవ్రంగా ఆరోపించింది.

మున్సిపల్ ఎన్నికలను బహిష్కరించాలని పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి, మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేసిన విషయం ప్రజలకు తెలిసిందేనని జేఏసీ నేతలు పేర్కొన్నారు. అయితే ఆ తీర్మానాన్ని పక్కనపెట్టి, డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమవడం ద్వంద రాజకీయాలకు అద్దం పడుతున్నదని విమర్శించారు.

అధికార పార్టీ అధిష్టానం ఒకే అంశమైన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిపై ఒక వర్గానికి ప్రతికూల ప్రకటనలు, మరో వర్గానికి అనుకూల ప్రకటనలు ఇప్పిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నదని జేఏసీ నేతలు ఆరోపించారు. ప్రజా సమస్యను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడమే ఈ వ్యవహారానికి మూలమని వారు పేర్కొన్నారు.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన పురాతన వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిపై ఈ తరహా రాజకీయాలు చేయడం సమంజసం కాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా వర్ధన్నపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి నేడు రాజకీయాల కేంద్ర బిందువుగా మారడం దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకు సేవలందించాల్సిన ఆసుపత్రిపై రాజకీయాలు మానుకుని, ఉన్న మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని అంబేడ్కరిజం జేఏసీ డిమాండ్ చేసింది.

# ముత్తారం గ్రామంలో మొదటి గ్రామసభ





**భీమదేవరపల్లి/జనవరి7 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో మొదటి గ్రామసభ బుధవారం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన గ్రామసభలో ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించి యాక్షన్ ప్లాన్ తయారు చేశామని, త్వరలోనే పనులు ప్రారంభం చేయనున్నట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని సర్పంచ్ చెప్పారు. ముఖ్యంగా మంచినీరు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్యం విద్యుత్ సిబ్బంది సమయపాలన వంటి అంశాలు చర్చించి, పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రత లేకుండా వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే మహిళా గ్రామ సమైక్య భవన నిర్మాణం కోసం తీర్మానం చేసి అనంతరం స్థల పరిశీలన చేసామన్నారు. విద్యుత్ విషయంలో అవసరమైన చోట స్తంభాల ఏర్పాటుతో పాటు స్ట్రీట్ లైట్లు, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనంకు విద్యుత్ కనెక్షన్, మంచినీటి పైపులైను లీకేజ్ లేకుండా చేస్తామని తెలిపారు. హావల్దార్ పల్లి, తండా రేషన్ కార్డు దారుల రవాణా ఇబ్బందుల నేపథ్యంలో ఒకరోజు రేషన్ డీలర్ అక్కడకు వెళ్లి బియ్యం పంపిణీ చేయాలని కొందరు విజ్ఞప్తి చేయగా గ్రామసభలో తీర్మానం చేసి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ముత్తారం చెరువు స్థానిక మత్స్యకారులతో నిర్వహణ చేయాలని కొందరు గ్రామస్తులు రాతపూర్వకంగా సూచించారు మత్స్య శాఖ అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న వి.చంద్రశేఖర్ (ఎల్ఐ)




**స్టేషన్ ఘన్ పూర్/జనవరి7 (జర్నలిస్ట్ వార్త):** ఐఎన్టియుసి పితామహుడు జి సంజీవ రెడ్డి చేతుల మీదుగా వి చంద్రశేఖర్ (ఎల్ఐ) ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజ న్ పరిధిలోని రాజవరం సెక్షన్ టిజిఎన్పిడిసిఎల్ లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి గత నెల ఉద్యోగ విరమణ పొందిన వడ్లూరి చంద్రశేఖర్ తన 32సంవత్సరాల ఉద్యోగ జీవితంలో తాను చేసిన ఎన్నో సేవలను,ప్రతిభను గుర్తించిన తెలం గాణ రాష్ట్ర ఐఎన్టియుసి 327యూనియన్ రాష్ట్ర నాయకుల సిఫారసు మేరకు అఖిల భారత (ఐఎన్టియుసి) అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవ రెడ్డి చేతుల మీదుగా 327యూనియన్ డైరీ ఆవిష్కర ణ సందర్భంగా నల్లగొండలో లక్ష్మీ గార్డెన్ వేదికపై ఉత్తమ కార్మికఅవార్డు అందజేసి జ్ఞాపికతో ఘణం గా సన్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టియుసి 327యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్ మాట్లాడుతూ విశ్రాంత లైన్ ఇన్స్పెక్టర్ వడ్లూరి చంద్రశేఖర్ తనకు మంచి మిత్రుడని,తనతో కలిసి పనిచేసిన అణుభవంలో చంద్రశేఖర్ అంతటి సేవాగుణం మరియు కష్టపడి పనిచేసిన తీరు ఒకానొక సమయంలో నన్నే ఆకర్శితుణ్ణి చేయగలిగాయని అతని సేవలను కొనియాడారు. కార్మికుల కష్టాల ను,సేవలను గుర్తించే విద్యుత్ ఉద్యోగుల ఏకైక యూనియన్ ఐఎన్టియుసి 327 మాత్రమేనని, కష్టజీవి చంద్రశేఖర్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువతపనిచేయాలని కోరారు. వాస్తవంగా చంద్ర శేఖర్ ఇప్పటికి నిత్య యువకుడిగానే చురుకుగా ఉంటారని ఏ విషయంలోనైనా ఆచి,తూచి అడు గేస్తారని తొందరపాటుఅనేదే వారికి తెలియదన్నా రు. యూనియన్ చేపట్టే ప్రతీ కార్యక్రమంలో వారి సేవలను ఉపయోగించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి327 తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఎన్పిడిసిఎల్ కంపెనీ నాయకులు మహేందర్ రెడ్డి,రాష్ట్ర ఉపా ధ్యక్షులు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి,జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ బాతోజు వీరాంజనేయులు, మహేందర్,ప్రశాంత్, రమేష్ జనగాం డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు రవీందర్ రెడ్డి, కే.విజయ్ కుమార్,ఘనపూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి యాదగిరి,బోసాని రాజ్ కుమార్,వర్కింగ్ ప్రసిడెంట్ మొహమ్మద్ ఫయాజ్,నరోత్తం రెడ్డి, గబ్బెట సుధాకర్ సీనియర్ నాయకులు ఆనంద్, జి.కృష్ణం రాజు,వాసం శ్రీధర్,ఉబ్బని వెంకటస్వా మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత- మనోహర్



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి7 (జర్నలిస్ట్ వార్త) :**మండలంలోని తాటికొండ గ్రామంలో ముదిరాజ్ సంఘనాయకుడు నారాబోయిన మల్లేష్ (మత్స్య సొసైటీ డైరెక్టర్) మృతి చెందడం జరిగింది. విష యం తెలు సుకున్న కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత-మనోహర్ బుధవారం పార్థివదే హానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5 వేల రూపా యలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి మనో ధైర్యాన్ని అందియడం జరిగింది. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీవాస్ గౌడ్,తాటికొండకాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత-మనోహర్, వార్డు సభ్య లు నీల మధు శ్రీనివాస్, పెరబోయిన కుమార్ యాదవ్ , నాయకులు మేకల మల్లేష్ యాదవ్, దాసరి యాదగిరియాదవ్,అక్కెనపల్లివెంకటయ్య, అక్కెనపల్లి రాజు, ముక్కముల రాజు యాదవ్, పులిగిల్ల రాజు యాదవ్, సాయి రెడ్డి బాలరాజు, నీల కుమార్, మరపాక నాగరాజు, దాసరి యాదయ్య ,శ్రీనివాస్, కుమార్, ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో వ్యక్తి పింగళి తిరుపతిరెడ్డి ఆత్మహత్య


కడారిగూడెం గ్రామంలో పింగళి తిరుపతిరెడ్డి పురుగుల మందు సేవించి ఆత్మహత దృశ్యం

**వర్ధన్నపేట/జనవరి7(జర్నలిస్ట్ వార్త)** వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామంలో పింగళి తిరుపతిరెడ్డి తన వ్యక్తిగత మానసిక ఒత్తిడి కారణంగా పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీస్ బృందం వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన నిర్వహించింది. ప్రాథమిక విచారణలో, వ్యక్తిగత సమస్యలు కారణంగా ఈ దుస్థితి ఏర్పడినట్లు గుర్తించబడింది. మృతదేహాన్ని స్వాధీనం తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దమ్మన్నపేటలో అప్పుల ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్య

**వర్ధన్నపేట/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** దమ్మన్నపేట గ్రామానికి చెందిన దుంపల రాములు (తండ్రి సోమనర్సయ్య, వయసు 40) అప్పుల ఒత్తిడితో మానసిక కష్టంలో పడ్డాడు. రాములు గ్రామ శివారులో 2.20 ఎకరాల భూమి కలిగివుండగా, కూతురు పెళ్లికి, సాగు పెట్టుబడికి ఊరి గ్రామస్తుల వద్ద నుంచి అప్పులు తీసుకున్నాడు. గత వానాకాలంలో పంట సరైన దిగుబడి ఇవ్వకపోవడం కారణంగా అప్పులు తీర్చలేక, రాములు భార్యతో సమస్యలు చర్చిస్తూ బాధపడేవాడు. కానీ, 28.12.2025 సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. తన పొలం దగ్గరకు వెళ్ళిన కుటుంబ సభ్యులు, ఈ రోజు ఉదయం 6 గంటల సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి మృతిచెందిన రాములను గుర్తించారు. మృతికి కారణంగా, ఆయన భార్య దుంపల మమత (వయసు: 35) ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


# పూర్వ విద్యార్థులు-ఆర్మీ స్నేహితుడికి ఘన సత్కారం



**వర్ధన్నపేట/జనవరి7(జర్నలిస్ట్ వార్త):** 2001-2002 పాఠశాల తరగతుల ప్రియ పూర్వ విద్యార్థులు బుధవారం వారి స్నేహితుడు, దేశభక్తితో ఆర్మీలో సేవ చేస్తున్న భూక్య శ్రీను రామోజీ కుమారిగూడెం (ఇల్లంద) ని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా, కనకచారి, భాస్కర్, అజిత్, నరేష్ తదితర క్లాసుమేట్లు మరియు వారి కుటుంబ సభ్యులు కూడా హాజరై, స్నేహితుడికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘటనలో పాల్గొన్న వారు దేశ సేవలో ఉన్న మిత్రుల కృషిని మెచ్చుకొని, ఈ విధమైన సన్మానం ప్రతి విద్యార్థి జీవితానికి ప్రేరణగా ఉంటుందని తెలిపారు. ఈ ఘన సమ్మేళనం ప్రతి విద్యార్థికి సంతోషం మరియు గౌరవాన్ని నింపింది.

# ధర్మసాగర్ గ్రామంలో క్రషర్‌ల పర్యావరణ హాని

## కొత్త అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ వార్డు సభ్యులు డిప్యూటీ తహశీల్దార్‌కు అభ్యంతర పత్రం



**హనుమకొండ బ్యూరో ధర్మసాగర్/జనవరి 7 (జర్నలిస్ట్ వార్త)**హనుమకొండ జిల్లా, ధర్మసాగర్: గ్రామంలో ఇప్పటికే పనిచేస్తున్న క్రషర్‌ల వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుతున్న నేపథ్యంలో, కొత్త క్రషర్‌లకు అనుమతులు ఇవ్వకూడదని గ్రామ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యాన్ని గుర్తించి వార్డు సభ్యులు డిప్యూటీ తహశీల్దార్‌కు అభ్యంతర పత్రాన్ని సమర్పించారు. వార్డు సభ్యుల వివరాల ప్రకారం, క్రషర్‌ల వల్ల ఎక్కువగా దుమ్ము, ధూళి ఏర్పడటం, శబ్ద కాలుష్యం తీవ్రంగా పెరగటం, ప్రజల ఆరోగ్యానికి నష్టపరిచే అంశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వారు తెలిపారు. అదనంగా, బ్లాస్టింగ్ కారణంగా గోడలు, కోతులు కూలిపోతుండటంతో, ప్రజలు ఇళ్లలోనూ సౌకర్యంగా జీవించలేకపోతున్నారని వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయితీ నోటీస్ బోర్డులో కొత్త క్రషర్‌కు సంబంధించిన ఎన్ఓసి నోటీసు వెలువడటంతో గ్రామ ప్రజల్లో భయం నెలకొన్నదని, భవిష్యత్తులో పర్యావరణానికి మరింత హాని కలగొచ్చే అవకాశం ఉన్నందున, గ్రామాన్ని కాలుష్యరహిత, నివసించదగిన ప్రాంతంగా నిలుపుకోవాలంటే క్రషర్ అనుమతులను పూర్తిగా నిలిపివేయాల్సిన అవసరం ఉందని వార్డు సభ్యులు స్పష్టం చేశారు. వారు డిప్యూటీ తహశీల్దార్‌ను కోరినట్టు, గ్రామస్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, కొత్త క్రషర్‌లకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు: మ్యాకలసాంబరాజ్, కొట్టె భాను చందర్, బెల్లం ప్రేమ్ కుమార్, చిలుక ప్రతిభ, జాలిగపు కళ్యాణి, బొడ్డు రఘు ప్రసాద్ పాల్గొన్నారు. వార్డు సభ్యులు గ్రామాన్ని పర్యావరణ హానిరహిత, సౌకర్యవంతమైన నివాస స్థలంగా కొనసాగించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# రెడ్డిపాలెం సర్పంచ్ ఐనవోలు ఎస్సై శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానం




**ఐనవోలు, జనవరి 7 (జర్నలిస్ట్ వార్త)** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ బుధవారం స్థానిక ఐనవోలు ఎస్సై శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ శాలువా కప్పి, బొక్కె అందిస్తూ ఎస్సై కృషికి అభినందించారు, ఎస్సై శ్రీనివాస్ పంచాయతీ సేవలలో చూపిన సమగ్రత, ప్రజా భద్రతపై ఇచ్చిన ప్రాధాన్యతను సర్పంచ్ ప్రత్యేకంగా గుర్తించారు. సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం ఎస్సై చూపిన కృషి అతి ప్రశంసనీయం. ఆయనతో మాకు గర్వం," అని పేర్కొన్నారు. ఈ ఘన కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య సర్పంచ్-ఎస్సై సాన్నిహిత్యం, పరస్పర అవగాహనను మరింత బలోపేతం చేసింది. స్థానికులు ఎస్సై శ్రీనివాస్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని, గ్రామంలో సక్రమ భద్రత కోసం ఆయనకు పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన ఏసిపి నర్సయ్య




**రాయపర్తి/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం కొండాపూర్ గ్రామంలో ఈనెల 5 న గ్రామానికి చెందిన కొండ వీరస్వామి గ్రామ శివారు లోని నల్లకుంట మడుగు వద్ద హత్యకు గురైయ్యాడు. వీరస్వామి హత్య చేసిన నిందితున్ని బుధవారం వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.ఏసీపీ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు కొండ వెంకన్న తన అన్న అయిన కొండ వీరస్వామి తో గత 30 సంవత్సరాలుగా వ్యవసాయ భూమి, ఇంటి స్థలాల విషయంలో గొడవలు ఉండేవని తెలిపారు. గొడవలను మనసులో పెట్టుకొని నిందితుడు కొండ వెంకన్న తన అన్న అయినా కొండ వీరస్వామి ని నల్లకుంట చెరువు శిఖం గుండ్ల బండ సమీపంలోని నీటి మడుగులో చేపలు పడుతుండగా ఇదే అదునుగా భావించి ప్రకనే ఉన్న పారా తో తల,కుడి భుజం,ఛాతీ పైన బలంగా కొట్టి పారిపోయాడు. మృతుని కుమారుడు కొండ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన వర్ధన్నపేట సిఐ శ్రీనివాస రావు, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడు కొండ వెంకన్న ను బుధవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు.నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేందర్ ను సిబ్బందిని ఏసిపి నర్సయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్,కానిస్టేబుల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన చెవుల ఝాన్సీ రాకేష్



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి7 (జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల పెద్దమనిషి మరబోయిన గట్టయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకు న్న గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీరాకేష్ బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు.
మృతుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని అధర్యపడొద్దు అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి 50 కేజీ బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మ్యక్ర మహేందర్, సామాజిక కార్యకర్త మారబోయిన దశరథ, గోవిందు అశోక్, పలపాటి రాజిరెడ్డి, పులిగిల్ల రవీందర్, రంగు రమేష్, గోవిందు లింగసామి,గాదర్ రామచందర్, గోవిందు కొమురయ్య, మారబోయిన యాకరాజు, పులిగిల్ల రాహుల్ యాదవ్, వెలకంటి మహేష్, గండి భాస్కర్, మారబోయిన నరేష్, చెల్లోజు వైకుంఠ చారి, పులిగిల్ల రవి, మ్యక్ర సంతోష్, గోవిందు వెంకటేష్,పులిగిల్ల అనిల్ , మారుబోయి న శేఖర్ తదిరదులు పాల్గొన్నారు.

## మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండీ నీటి విడుదల




**రాయపర్తి/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**మండలంలోనిమైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండీ బుధవారం ఇరిగేషన్ డిఈ కిరణ్ కుమార్ దిగువకు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. వార బంది ప్రకారం నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ బాల దాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, భూక్య సమ్మయ్య, ఇల్లందుల భగవాన్, మాందాటి సుదర్శన్ రెడ్డి,ఐరెడ్డి ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## తల్లాడ సర్పంచి పెరిక నాగేశ్వరరావును సన్మానించిన కేటీఆర్..



**తల్లాడ/జనవరి7(జర్నలిస్ట్ వార్త):**మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సన్మానించారు. బుధవారం ఖమ్మంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ తల్లాడ మేజర్ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి తో పాటు మండలంలో బీఆర్ఎస్ సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో తల్లాడ మండల సర్పంచులు కార్యక్రమానికి హాజరై ఆయన చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ కోరమీసాల స్వామిని దర్శిస్తే అన్ని శుభాలే

### ఈనెల 10న స్వామివారి కళ్యాణంతో ప్రారంభం కానున్న జాతర బ్రహ్మోత్సవాలు
### 18 అగ్నిగుండాల వరకు అంగరంగ వైభవంగా సాగనున్న జాతర ఉత్సవాలు



కొత్తకొండ ఆలయం



శ్రీ వీరభద్రస్వామి దీక్షపరులు

**భీమదేవరపల్లి/జనవరి7 (జర్నలిస్ట్ వార్త):**
కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం ప్రముఖ శైవక్షత్రాలలో ఒకటిగా వీరాజిల్లుతుంది. ఈ దేవాలయం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ఉంది. ఉత్తర తెలంగాణా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన అత్యంత పురాతనమైన పుణ్యక్షత్రంగా పరిగణించబడుతుంది. ఆలయంలో లింగ రూపంలో కాకుండా అర్చామూర్తిగా కోరమీసాలతో వెలసి భక్తుల పూజలందుకుంటూ వారి కోర్కెలు తీరుస్తున్నాడు. కొత్తకొండలో ప్రస్తుతం ఉన్న ఆలయం నాలుగు వందల సంవత్సరాల క్రితం కట్టిందని చరిత్ర చెబుతోంది. ఈ దేవాలయం శిల్పకళా వైభవంతో విశాల ఆలయ ప్రాంగణంలో ప్రకార మండపంతో రాజగోపురాలతో అలరారుతు ఈశాన్య భాగంలో పుష్కరిణి చూపరులకు విశేషంగా ఆకర్షిస్తుంది. కొండ పై భాగంలో విశేషంగా సప్త కోనేరులతో యుక్తంగా ఉండి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కలిగివున్నది.

### మకర సంక్రాంతి సందర్భంగా జాతర బ్రహ్మోత్సవాలు:

జనవరి మాసంలో మకర సంక్రాంతి సందర్భంగా వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈనెల 10న అంకురార్పణ, భద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణంతో జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 11న త్రిశూల స్నానం, నవ కలశార్చన, 12న వాస్తు పూజ, హోమం, బలిహరణ, 13న మహాలింగార్చన, లక్షబిల్వర్చన, 14న (భోగి పండుగ) అరుణ యంత్రస్థాపన, చండీ హోమం, 15న (మకర సంక్రాంతి) ఉత్తరాయణ పుణ్యకాలం, బండ్లు తిరుగుట, 16న (కనుమ) నందీశ్వర అభిషేకం, పుష్ప యాగం, 17న మహా పూర్ణ యుతి, త్రిశూల స్నానం, 28న ఉదయం అగ్నిగుండాలు, సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో జాతర బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

### స్థల పురాణం

స్థలపురాణం ప్రకారం 17వ శతాబ్దంలో కొంతమంది కుమ్మరులు ఈ గ్రామ శివార్లలోని కొండపైకి వంటచెరకు కోసం ఎడ్లబండ్లతో వెళ్లారట. వారు కలప కొట్టుకుని వచ్చే సరికి తాము తెచ్చిన ఎడ్లబండ్లు కనిపించకుండా పోయాయట. ఏం చేయాలో తెలియక వారు ఆరాత్రికి అక్కడే నిద్రించారట. ఆనాటి రాత్రి వీర భద్రుడు వారికి కలలో కనపడి, నేను కొండపైన ఒక గుహలో ఉన్నాను నన్ను తీసుకొచ్చి కొండక్రింద ఆలయంలో ప్రతిష్టిస్తే మీ ఎడ్లు లభిస్తాయని చెప్పి అదృశ్యమైనాడట. దాంతో వారు స్వామి ఆజ్ఞ ప్రకారం ఆ విగ్రహాన్ని కిందికి తీసుకొచ్చి ప్రతిష్ఠించి ఆలయం నిర్మించారని చెబుతారు. ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థానికులు చెబుతారు.
క్రీ.శ.1410లో కాకతీయుల కాలంలో శ్రీ మలిఖార్జున పండితుడిని మనుమడు అయిన కేదారి పండితుడు ప్రతిష్ఠించినట్లు చరిత్ర ఆధారాల మూలంగా తెలుస్తుంది. ఈ ఆలయం కాకతీయుల కాలంలో రాళ్ల మధ్య నిర్మించబడింది. అటువంటి రాతి ప్రదేశంలో కూడా, ఐదు కొలనులు నిరంతరం నీటితో నిండి ఉండటం వీరభద్రస్వామి మహాత్యమే అని గ్రామస్తులు చెబుతారు.



భద్రకాళి సమేత వీరభద్రస్వామి

ఈ ఆలయంలో ప్రతిరోజు "శైవాగమం" ప్రకారం స్వామి వారికి సర్వాంగాభిషేకాలు, అమ్మవారికి నిత్యార్చన, కుంకుమార్చనలు, అష్టోత్తరములు మొక్కుబడిగా చెల్లించి స్వామి వారి కృపకు పాత్రులు అవుతారు.
ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో (27 రోజులు) "శ్రీ వీరభద్ర దీక్షలు" తీసుకుంటారు. అదేవిధంగా నెలరోజులు నిత్యం మహన్యాస అభిషేకాలు, నిత్య బిల్వార్చనలు, నిత్య కుంకుమార్చనలు నిర్వహిస్తారు. ఇందులో భక్తులు విశేషంగా పాల్గొంటారు.
ఈ వీరభద్రస్వామి వారు గొప్ప మహిమాన్వితుడు. సంతానం లేనివారు ఈ కొత్తకొండ వీరభద్రుడికి కోరమీసాలు వెండి లేదా బంగారంతో సమర్పించుకుంటామని మొక్కుకుంటే సంతాన భాగ్యం కలుగుతుందని భకుల విశ్వాసం. ఈ స్వామికి మొక్కుకుని, ఆ కోర్కెలు తీరాలని కోడెదూడలను సమర్పించడం ఇక్కడి మరొక ఆచారం.
జాతర ప్రతి సంవత్సరం జనవరి నెలలో సంక్రాంతి సందర్భంగా ఇక్కడ జాతర జరుగుతుంది. ఈ జాతరలో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే సంక్రాంతి రోజున ప్రజలు ఎద్దుల బండ్లలో వచ్చి మొక్కులు సమర్పిస్తారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమినాడు స్వామివారి కళ్యాణోత్సవం 10 రోజుల పాటు జరుగుతుంది.
ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం వీరభద్రుని బ్రహ్మోత్సవాలు పుష్య శుద్ధపంచమి నుంచి పుష్య త్రయోదశి వరకు జనవరి మాసంలో సంక్రాంతి పండుగ సమయంలో అతి వైభవంగా జరుగుతాయి. వీరభద్రస్వామి కళ్యాణంతో ప్రారంభమై, బోగిపండుగ, సంక్రాంతి, బండ్లు తిరుగుట (జాతర), నాగవెల్లి, వసంతోత్సవం, అగ్నిగుండాలు అనంతరం స్వామివారి గ్రామ పర్యటన జాతరలో జరిగే ముఖ్యఘట్టాలు. ఈ వీరభద్రస్వామి బ్రహోత్సవాలకు లక్షలాదిమంది భకులు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుతారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ఎండ్లబండితో జరిపే ప్రదక్షణలు, జాతర ముగింపు రోజున అగ్ని గుండములు జరుపబడును. ఇందులో భక్తులు నడిచెదరు. దీనిలో నడిచిన వారికి సమస్త శరీర బాధలు తొలుగునని వారి ప్రగాఢ నమ్మకం. సంక్రాంతి జాతర సందర్భంగా భక్తులు గండాలు తీరాలని గండదీపం. వీరశైవుల ఖడ్గాలు ధరించి ప్రభలు బీరభద్రపల్లెరం చేస్తారు. స్వామివారిని వైశ్యులు తమ ఇలవేల్పుగా ఇక్కడ పూజిస్తారు. ఇచ్చట నిత్యం జరిగే పూజలతోపాటు పండుగ పర్వదనంలో ప్రత్యకపూజలు, ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.



భద్రకాళి అమ్మవారు



శ్రీ వీరభద్రస్వామి

## నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చేయూత



**రాయపర్తి/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన ఐత భగవాన్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి బుధవారం బిఆర్ఎస్ నాయకులు పూల మాల వేసి నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,మండల పార్టీ నాయకులు చందు మల్లేష్,గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,సంకినేని ఎల్లస్వామి, ఐత కుమార్, పిరని వెంకన్న, ఐత రవి, చందు లక్ష్మన్, ఐత జంపి, గారే విష్ణు, గారే నరేష్, ఐత రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

### - సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి



**రాయపర్తి/జనవరి 7(జర్నలిస్ట్ వార్త):**ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా చూడాలని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్,ఉపసర్పంచ్ లను ఏ ఎన్ ఎం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చేన్నబోయిన రావు,ఇల్లందుల భగవాన్, మైనుద్దీన్, ఏఎన్ఎం శోభారాణి, ఆశా వర్కర్ జక్కుల స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో యువపరివర్తన్ యువ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఉద్యోగావకాశాలు

**వర్ధన్నపేట/జనవరి 7 (జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న యువపరివర్తన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోని యువ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ కేంద్రంలో పనిచేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు అవసరమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.యువతకు వృత్తి నైపుణ్యాలు అందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో యువపరివర్తన్ సంస్థ పనిచేస్తోందని వారు వివరించారు. ఈ నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాలలో అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లోనే పనిచేసే అవకాశం ఉండగా, యువత భవిష్యత్తును తీర్చిదిద్దే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలనుకునే అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

## వంగరలో గొర్రెలు, మేకలకు నట్టల మందు పంపిణీ



**భీమదేవరపల్లి/జనవరి7 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ నట్టల మందు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో పశుపోషణపై ఆధారపడిన రైతులు, గొర్రెల కాపరుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువులకు సకాలంలో నట్టల మందు వేయడం ద్వారా వ్యాధులు నివారించబడుతూ, పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ పి. వంశీ ,భవిత వరుణ్, పాల్గొని రైతులకు అవసరమైన జీవాల ఆరోగ్య సూచనలు అందించారు. వార్డు మెంబర్లు కాల్వ అంజలి సంపత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.